

JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

ఆటంకములు ఆలస్యములు నిన్ను ఆటంకపరచినను,

# తడబడి నిలబడకుండా



# ఇది కాదు Trendu...!

హలో ఫ్రెండ్స్ ఎలా ఉన్నారు? ఇలా ఉండే ట్రెండ్స్ ట్రెండీగా పరిగెత్తుచున్నారా? ఈ సంవత్సరం మనము! తిమోతి 4:12గల వాక్యమును ఆధారముగా చేసుకొని క్రైస్తవ యవ్వనస్థులు ఇతరులకు ఎలా మాదిరిగా ఉండవలెను అని పలు విషయములను పరిశోధించుచు ఉన్నాము. గడచిన నెల "మాట కాదు" ఎలా మాదిరిగా ఉండవలెను అని ధ్యానించాము. ఈ నెల ప్రవర్తనలో ఎలా మాదిరిగా ఉండవలెను అనే దానిని గురించి చూడబోవుచున్నాము.


## ప్రవర్తనలో మాదిరి

**"యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము;"** (ప్రసంగి 11:9). Youth Stage వచ్చిందంటేనే మనల్ని అందరు చూడాలి. మనము చేసేదానిని అందరు మెచ్చుకోవాలి. మనమే హీరో, హీరో అని చూపించాలి, అని ఇంకా పలు కార్యములను మనలో తోచుచున్నది కదా. మీ యొక్క ఉద్దేశం అన్ని న్యాయమే; కాని అందువలన కలిగే పర్యవసనాలను కొంచెం ఆలోచించి చూడవలెను.

ప్రత్యేకంగా నేటి యవ్వనస్థుల మధ్యలో ట్రెండీగా ఉండే విషయము ఏమేమి (fashionable clothing) వేసుకునే వస్త్రము. అది చూసిన వారిని ఆకర్షించే ఉద్దేశము! మీరు modern వస్త్రధారణ చేసుకొనుట తప్పు కాదు. కాని అది modestగా ఉండాలి. ప్రభువు ఎదురుచూచే. మన యొక్క ప్రవర్తన, వస్త్రధారణ, భావన అన్ని క్రీస్తుని బయలుపరచేదిగా ఉండవలెను. మనము ధరించుకునే వస్త్రము నిమిత్తము మనయొక్క చర్యలయొక్క నిమిత్తము ఇతరులను తొట్రుపడజేసి పాపము చేయుటకు ప్రేరేపించకూడదు.

నాకు ప్రియమైన దేవుని పిల్లలారా! "సమస్తము అనుభవించుటకు నాకు అధికారము కలదు; కాని అన్ని నాకు అర్హతకలిగినది కాడు" అని పౌలు వ్రాయుచున్నాడు. Fashion అనే పేరులో మనము చేసేటువంటి అతి పనులు మన యొక్క భవిష్యత్తుకు పర్యవసనాలను తీసుకొని వచ్చును. యవ్వన ప్రాయములో స్నేహితులే ప్రపంచం అని తోచును. కాని మనము ఎటువంటి friendship కలిగియున్నాము అనేది చాలా ముఖ్యమైనది. నా friends త్రాగుతారు; నేను కూడ త్రాగుతాను. నా friends టాటూస్ వేస్తారు; నేను వేసుకుంటాను, నా Friends పియర్సింగ్ చేస్తున్నారు; నేను కూడా శరీరములో చేస్తాను అని అంటే అది తప్పు. వారు లోక సంబంధులు, మనమో దేవుని యొక్క ఆ లయం. ఈ శరీరము దేవుని యొక్క ఆలయం. ఒకడు ఈ శరీరమును అపవిత్రపరచినట్లయితే అతడు దేవుని యొక్క ఆలయమును అపవిత్రపరచుచున్నాడు అని చెప్పబడుచున్నది.

ప్రియమైన యవ్వనస్థులారా! మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి (1 పేతురు 1:15). ప్రతిరోజు మీరు ప్రార్థన చేసి లేఖనము ధ్యానించునప్పుడు ప్రభువు మిమ్మల్ని పరిశుద్ధపరచును. మీరు ప్రభువుకు ఏమి వ్యక్తిగతంగా ట్రెండును రూపొందించండి! మన ద్వారా అనేకులు ఆశీర్వదించబడెదరు. క్రీస్తు సంబంధికులుగా ఈ ఆయన యొక్క మాదిరిని వెంబడించినట్లయితే. మన ద్వారా దేశమునకు ఆశీర్వాదము కలుగును. ప్రభువు యొక్క నామము మహిమపరచబడును.



కాబట్టి మన యొక్క ప్రవర్తన క్రీస్తునకు ఇష్టమైనదిగా ఉన్నదా. క్రీస్తుని బయలుపరచుచున్నదా లేదా మన యొక్క ప్రవర్తన ద్వారా క్రీస్తు దూషింపబడుచున్నారా అని కొంచెం ఆలోచించి చూచి మన యొక్క ప్రవర్తనను జాగ్రత్తగా కాచుకొనెదము. ఖచ్చితంగా క్రీస్తు మీతో కూడ ఉండి. మీ యొక్క జీవితమును హెచ్చించును. ■

# ప్రధానద్వారము

నాకు ప్రియమైనవారలారా!

మిమ్మల్ని సాధించేవారిగాను, సాధకులుగాను ప్రతిరోజు మార్చుచున్న మన యొక్క ప్రభువైన యేసు క్రీస్తుకు స్తోత్రములు!

విద్యార్థులకు తమ యొక్క పరీక్షను గురించి భవిష్యత్తును గురించి భయము ఎదురుచూపు కలిగిన నెలగా ఈ నెల మారియున్నది.

మీరు ఎదురుచూచియున్న విజయమును దేవుడు ఖచ్చితంగా అనుగ్రహించి మిమ్మల్ని ఆశీర్వదించును. ఆయన పరీక్ష రోజులకు మాత్రము సహాయము చేసే దేవుడు కాదు; మీ యొక్క జీవితాంతమువరకు సహాయము చేసి, మిమ్మల్ని ప్రోత్సహించి, ఉత్సాహపరచి పైకి ఎగురజేసే దేవుడు.

నేడు ప్రతియొక్క యవ్వనస్థుడు పైకి ఎగరవలెను అనే ఉద్దేశముతోఈ పనిచేయుచున్నారు. కాని దానితోపాటు కూడ వెంటనే ఎగరవలెనన్న ఉద్దేశము వారిని పలు తప్పుడైన అడ్డుత్రోవలకు తీసుకొని వెళ్ళుచున్నది.



నేడు ప్రపంచం చెప్పవచ్చును Tagline...

- "నిజము లేకుండా జీవించవచ్చును"
- "శ్రమ లేకుండా ఎదగవచ్చును"
- "ప్రయత్నము లేకుండా జయించవచ్చును"
- "శిక్షణ లేకుండా ఎగరవచ్చును"
- "దేనిని నీ ఇష్టప్రకారము అనుభవించవచ్చును"

అని పలు మాటలను చెప్పి మిమ్మల్ని ప్రోత్సహించే.

వీటిని నేటి యవ్వనస్థులు కొందరు వెంబడించి మాయయైన వలలో పడి తమ యొక్క జీవితములో పైకి ఎగుర వలసినవాళ్ళు, తొట్రపడి బోర్లపడి అదృశ్యమయి పోయియున్నారు.

## ఇలా లోకమువైపు వెళ్ళి తొట్రపడిన యవ్వనస్థులను గురించి నీ యొక్క కనికరముతో కూడిన భారము ఏమి?

వీరి యొక్క జీవితము యేసయ్యతో కలిసేటప్పుడు పెద్ద వికాసమును, మరురూపమును కలుగును అనేదానిలో సందేహము లేదు. ఇటువంటి యవ్వన సమాజమునకు యేసయ్య యొక్క ప్రేమను ప్రకటించవలెనంటే, నీవు బలపరచబడియుండవలెను.

కాబట్టి వేచియుండి, బలపరచబడి, స్థిరపరచబడి దేవుని కొరకు లేచి నీవు శక్తివంతముగా పనిచెయ్యి, ఈ యవ్వన సమాజముకొరకు ప్రభువు నిన్ను నమ్ముచున్నాడు. దానికొరకే నన్ను **నన్ను ఆహ్వానించియున్నారు, అభిషేకించియున్నారు, బలపరచియున్నారు.** మారుమనస్సు పొందే ఉజ్జీవము ప్రారంభించబడినది. నీవు పనిచేసినట్లయితే, ఒక పెద్ద మారుమనస్సును యవ్వన సమాజములో చూడగలవు. ప్రభువు మిమ్మల్ని బలపరచును.

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# కళ్ళు లేదు!! కాని శిఖరమును అధిరోహించారు!!




యేసయ్యాను ఎరుగని కుటుంబములో, కంటిచూపు లేకుండా జన్మించిన అనేక సవాళ్ళను దాటుకొని, నా ద్వారా సాధ్యపడుతుంది అని చదివి, డిగ్రీ ముగించుటతోపాటు, క్రీడలోను శ్రద్ధ చూపి, ఇండియా కొరకు ఆడి, నేడు ఒక పెద్ద అధికారిగా ఎదుగుతున్న సహోదరుడు మహారాజా గారియొక్క జీవితము ఇదిగో మీ కొరకు...!

## మీ యొక్క కుటుంబము మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నేను తూత్తుకుడి జిల్లాలో గల దొరస్వామిపురం అనే గ్రామములో శ్రీ శివసుబ్రమణ్యాన్ శ్రీమతి షణ్ముగనులకు 3వ కుమారునిగా జన్మించాను. నాకు ఇద్దరు పెద్ద సహోదరులు ఉన్నారు. నేను జన్మించేటప్పుడే పూర్తిగా చూపులేకుండా జన్మించాను. ఒకటవ తరగతి మొదలుకొని ఐదవ తరగతి వరకు చూపు ఉన్నవారి పాఠశాలలో నేను చదువుకున్నాను. దానికి తరువాతనే తిరునల్వేలి జిల్లా పాళ్యంకోట్టయ్ అంధుల పాఠశాలను గురించి తెలుసుకొని, 2009వ సంవత్సరము వరకు ఆ పాఠశాలలో చేరి చదివాను. అక్కడికి వెళ్ళినవెంటనే అంధులు నేర్చుకునే బ్రయిలీ లిపిని చదువుటకు నేర్పించారు.

ఒకటవ తరగతినుంచి చదివితేనే, దానిని అర్థం చేసుకొనుటకు సాధ్యపడుతుంది అని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నాను. దానిని సంతోషముతో అంగీకరించి మరలా ఒకటవ తరగతినుంచి నా యొక్క విద్యను ప్రారంభించాను.

నా యొక్క కుటుంబం యేసయ్యాను యెరుగని కుటుంబము. ఈ పాఠశాలకు వచ్చిన తరువాతనే ప్రభువైన యేసు క్రీస్తుని గురించి తెలుసుకున్నాను. చిన్న వయస్సు నుంచి దేవుడు అంటేనే నమ్మకము లేకుండా ఉండిన నాకు, యేసు క్రీస్తుని గురించి





తెలుసుకున్న తరువాత, ఏదో ఒక నమ్మకము కోరిక కలిగినది. ప్రభువును ప్రార్థించుటకు కోరిక కలిగినది. ఇలా రోజులు గడిచే కొలది నేను నాకు అవసరమైన అన్నింటిని.

యేసయ్య వద్ద అడుగుటకు ప్రారంభించాను. నా అవసరతలను తెలుసుకొని ఒక్కొక్కటిగా అనుగ్రహించి ఆయన నన్ను ఆశీర్వదించారు.

## సూపర్... చిన్ననాటి ప్రాయం కుటుంబమును గురించి తెలుసుకున్నాను... మీ యొక్క విద్యాభ్యాసమును గురించి చెప్పండి?

ఒకటవ తరగతి నుంచి పాఠశాల చదువును ముగించే వరకు అన్ని తరగతులలోను ప్రథమశ్రేణి విద్యార్థిగానే ఉత్తీర్ణత సాధించాను. 2018వ సంవత్సరము 10వ తరగతి పరీక్ష వ్రాసేందుకు వెళ్ళేందుకు ముందు విద్యార్థులకొరకు జరిగే achievers meetingలో కలుసుకొని నేను ప్రథమ శ్రేణి మార్కులు సాధించవలెను అని ప్రార్థించి పరీక్ష వ్రాసాను.

కాని నేను కోరినది నెరవేరలేదు. ప్రభువు నాకు ఇంకొక చిత్తము ఏర్పరచియున్నారు అని అప్పుడు నాకు తెలియలేదు. ఆ పరీక్షలో నేను పాఠశాలలో ఏడవ విద్యార్థిగా వచ్చాను. అప్పటినుంచి కొంచెం కొంచెముగా ప్రభువును ద్వేషించుటకు ప్రారంభించాను. దానికి తరువాత చదువు మీద ఉండే శ్రద్ధ నాకు తగ్గినది. 11వ తరగతిలో రెండవ శ్రేణి మార్కులు సాధించాను.



2020వ సంవత్సరం నేను 12వ తరగతి చదివేటప్పుడు మరలా అదే achievers కూడికలో కలుసుకొని ప్రార్థించాను. ప్రభువు నా ప్రార్థనను విని 600కు గాను 521 మార్కులు అనుగ్రహించి పాఠశాలలో ప్రథమ శ్రేణి విద్యార్థిగా సాధింపజేశారు. కళాశాలలో చదువుచున్నప్పుడే, నా తండ్రిగారి మరణము మరియు పలు ఇక్కట్లను ఎదుర్కొనవలసిన పరిస్థితి వచ్చినది. అయినను యేసు నన్ను ఎడబాయలేదు. చదువును కొనసాగించుటకు కృపను అనుగ్రహించారు. నేను కోరుకున్న కొన్ని విషయములు నా వద్ద నుంచి తొలగిపోయినను. క్రికెట్ క్రీడలో కోరికను అనుగ్రహించి, నన్ను క్రొత్త శిఖరములకు అధిరోహింపజేశారు. అంతేగాక Good Samaritan ద్వారా అనేక సహాయములు అందించబడినది, అది నాకు బాగా సహకారముగా ఉండినది.

## కళ్ళు ఉండికూడ చదువుకొనకుండా ఉండే విద్యార్థుల మధ్యలో, మీరు అండర్ గ్రాడ్యువేషన్ విద్యనభ్యసించారు... క్రికెట్ మిమ్మల్ని హెచ్చించినది అని చెప్పారు... ఎలా క్రికెట్ మీద శ్రద్ధ కలిగినది?

అంధుల పాఠశాలలో చదువుతోపాటు క్రీడలను కూడ నేర్పించారు. నేను చాలా శ్రద్ధతో ఆట్లాడుటకు ప్రారంభించాను. అందులోను ముఖ్యముగా అంధులు ఆట్లాడు క్రికెట్ క్రీడను ఇష్టపడి నేర్చుకున్నాను. ఒక సారి అంధులకొరకైన క్రికెట్ పోటీలో ఇండియా ప్రపంచ కప్పును సాధించి రికార్డును నెలకొల్పియున్నది అని నా యొక్క ఉపాధ్యాయుడు ఒకరు వార్తా పత్రికలో చదువుటను అనుకోకుండా విన్నాను. అప్పుడే నాకు ఇండియా అందుల క్రికెట్ జట్టులో ఆట్లాడవలెను అనే కోరిక కలిగినది. ఆ వార్తను విన్న వెంటనే నా ఉపాధ్యాయునివద్ద, “ప్రభువు నాతో ఉన్నారు అనే




నమ్మకముతో, నేను ఒకరోజు ఇండియా జట్టులో ఆట్లాడుతాను; ఖచ్చితంగా ఒకరోజు మీరు దానిని వార్తా పత్రికలో చదువుతారు" అని చెప్పాను.

దానిని నమ్మలేని చర్యగా దేవుని కృపచేత నేను తలంచిన కాలములోనే నాకు నెరవేర్చారు. అందులోను ముఖ్యముగా నా చిన్న ప్రాయములో నేను ఏ క్రీడాకారుని గురించి వార్తా పత్రికలో చదివానో, ఆయనతో ఇండియా జట్టులో కలిసి ఆట్లాడుటకు అవకాశం లభించింది.

కళాశాల చదివేటప్పుడు ఇండియా జట్టుకు ఆట్లాడుట కొరకు కలుసుకొని అందులో విజయమును సాధించి మొట్టమొదటిసారిగా ఇండియా జట్టు కొరకు ఆట్లాడుటకు శిక్షణను తీసుకున్నాను.

TamilNadu Blind association క్రింద ఆట్లాడుచుండిన నాకు, Cricket Association for Blind in India వారి ద్వారా పరీక్ష సిద్ధపరచబడి చక్కగా ఆట్లాడినందువలన ఇండియా జట్టుకు ఎంపిక చెయ్యబడ్డాను.

అంతేగాక, మొట్టమొదటిసారిగా 2023వ సంవత్సరం ఇండియా జట్టులో ఎంపిక చెయ్యబడి, ఇంగ్లాండులో నిర్వహించబడిన ప్రపంచ స్థాయి పోటీలలో ఆట్లాడి కాంస్య పథకం సాధించాను.

ప్రస్తుతం Tamil Nadu salt corporation అనే సంస్థలో labour welfare officer ముఖ్యమైన అధికారిగా ఉద్యోగమును చేస్తున్నాను. ప్రతినెల పదివేల రూపాయలకు కష్టపడిన మా కుటుంబమును, ప్రస్తుతం తలంచి చూచుటకు సాధ్యపడని ఎత్తుకి ప్రభువు హెచ్చించియున్నారు.



## యవ్వనస్థులకు ఏమి చెప్ప తలచుకున్నారు?

ప్రభువును నమ్ముకున్నవారు ఎప్పటికి ఎడబాయబడుటలేదు. మీరు కూడ యేస్సయ్యను నమ్మండి ! ఆయన మిమ్మల్ని ఎత్తయిన స్థానమునకు తీసుకొని వెళ్ళును. కాని అందుకు మీరు ప్రయత్నించవలెను, కఠోరముగా శ్రమించవలెను. విజయము ఓటమి ప్రభువు చేతిలో ఉన్నది, ప్రభువు కొరకు సమయము వెచ్చించి, యేసయ్యను ఇంకా వెంబడించండి ఖచ్చితంగా మిమ్మల్ని ఆయన ద్వారా హెచ్చించుటకు సాధ్యపడుతుంది.

ప్రియమైన యవ్వనస్థులారా ! పుట్టినప్పటినుంచే అంధుడైన సహోదరుడు మహారాజును ఇంతగా హెచ్చించి ఉన్నతమైన స్థానములో ఉంచుటకు సాధ్యపడుతుందంటే, మిమ్మల్ని దేవుడు హెచ్చించుటకు సాధ్యపడుతుంది. అందుకు మీరు ఆయనచేతిలో అప్పగించుకొనునప్పుడు, యేసు మిమ్మల్ని ఖచ్చితంగా హెచ్చించి అలంకరించును !! ■




# క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యులు!

క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యులు అనే శీర్షికలో ఈ నెల మనము అపోస్తలుడైన పౌలును గురించి ధ్యానించబోవుచున్నాము. గడచిన నెల మనము ధ్యానించిన స్తెఫను యొక్క మరణము అపొస్తలుడైన పౌలు జీవితము యొక్క మార్పునకు ఒక పునాదిరాయిగా ఉండినది. మనము క్రీస్తు కొరకు నిలిచియున్నప్పుడు, దానిని చూచేవారు, వారు కూడ క్రీస్తు కొరకు నిలిచియుండుటకు మన యొక్క జీవితము వారికి ఒక మాదిరిగా ఉండును. ఇతర విశ్వాసులకు మనము మాదిరిగా ఉండెదము. (1 తిమోతి 4:12).

అపోస్తలుడైన పౌలును యేసు కలిసినప్పుడు, ఆయన, "ప్రభువా, నేను ఏమి చేయుటకు చిత్తముగా ఉన్నారు?" అని అడిగి, తన జీవితమును పూర్తిగా అప్పగించుకున్నారు. తన జీవితములో ఆయన పొందుకొనియున్న సమస్త మంచి విషయములను కేవలం కుప్పగా తలంచి (ఫిలిప్పీ 3:1). క్రీస్తుని సంతోషపరచుటకే తన జీవితము యొక్క లక్ష్యముగా ఉంచుకొనియున్నారు.

క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన ప్రతి ఒక్క శిష్యుడు ఈ ప్రపంచము యొక్క గొప్పవిషయములను, ప్రపంచము యొక్క అంతస్థులను కుప్పగా తలంచారు. పాత నిబంధన కాలములో జీవించిన మోషే కూడ ఫరో యొక్క కుమారుడు అని పిలువబడుటను ద్వేషించి, దేవుని ప్రజలతో శ్రమపొందుటను ఎంచుకొన్నారు (ఎఫెసీయులకు 11:24,25), ప్రపంచములోను, ప్రపంచములోగల సమస్త విషయములను ప్రేమ చూపించి దానిని పట్టుకొనుటకు ఇష్టపడేవారు, క్రీస్తు కొరకు స్థిరంగా నిలుచుటకు శిష్యులుగా జీవించుటకు సాధ్యపడదు.

అపోస్తలుడైన పౌలు, తాను క్రైస్తవ్యమును వెంబడించుట వలన ఏర్పడిన పలు రకాలైన ఇక్కట్లను, తృణీకరణములను, జాగరణములను, బెత్తములతో కొట్టబడుటయు పొందాడు (2 కొరింథీయులకు 11:24-27). క్రీస్తుని సంతోషపరచినట్లయితే మాత్రము చాలును అని నిర్ణయించుకొనిన వ్యక్తిగా, మరణమే కలిగినను అందుకు ఆయన భయపడనివ్యక్తిగా ఉన్నారు.

నేను కూడ అపోస్తలుడైన పౌలువలే, ప్రపంచములోని మేలైనవాటిని కుప్పగా తలంచేవారిగా, క్రీస్తు కొరకు నిందలను, తృణీకరణములను అంగీకరించి. యేసు క్రీస్తు మీద ప్రేమ కలిగినవారిగా, ఆయన కొరకు స్థిరంగా నిలబడుటకు శిష్యులుగా జీవించుటకు మనలను అప్పగించుకొనెదము. దేవుని కృపచేత, పరిశుద్ధాత్మయొక్క బలముచేత మనము ప్రతియొక్కరు క్రీస్తుకొరకు స్థిరంగా నిలుచుటకు ప్రార్థించెదము...!

# ఇది స్నేహం కాదు!

Heart Beat

నేను కళాశాల 3వ సంవత్సరము చదువుచున్నాను. మొదటి సంవత్సరం ప్రారంభించేటప్పుడు ఒక స్నేహితురాలు పరిచయమయ్యింది. ఆమె నా కొరకు ఏదైనను చేస్తుంది అందువలన మేము ఇద్దరము విడిపోలేని స్నేహితులుగా ఉన్నాము. కాని ఆమె నన్ను స్నేహితురాలిగా చూడకుండా. వేరే ఇతర విషయములను నా వద్ద ఎదురుచూచుచున్నది. నేను నిండు మనస్సుతో ఆమెతో దగ్గరగా మెలిగాను. కాని ఆమె నా వద్ద తప్పుడైన ఉద్దేశముతో మెలుగుచున్నది అనేది మరలా నేను తెలుసుకున్నాను. నన్ను తాకి మాట్లాడుట, నాతో ఏకాంతముగా ఉండుటకు ఇష్టపడుట, ఇంకా ఇతర ఏ స్నేహితురాండ్రను నావద్ద మాట్లాడనివ్వకుండా, ఆమె మాత్రము నా వద్ద మాట్లాడు వంటి ఇతర విషయములను నేను కొంచెం ఆలోచింపజేసినది. ఇవన్ని తెలుసుకున్న వెంటనే, నేను ఆమెతో గల సంబంధమును తెంపివేసుకున్నాను. కాబట్టి ఇప్పుడు, నీవు నాతో మాట్లాడుటలేదంటే నేను తప్పుడు నిర్ణయము తీసుకుంటాను అని భయపెట్టి హింసించుచున్నది. నీతో మాట్లాడకుండా నేనుండలేను. దయచేసి నాతో మాట్లాడు, మెలుగు అని చెప్పుచున్నది, ఇందువలన నేను చదువుటకు సాధ్యపడుటలేదు,

నేను కళాశాల చదువును ముగించుటకు సాధ్యపడుతుందా అని ప్రశ్నార్థకంతో ఉన్నాను. నేను దీనినుంచి ఎలా బయటపడుట? నేను చదివి ముగించుటకు సాధ్యపడుతుందా?

– స్నేహా, ఊటి.

ప్రియమైన సహోదరి స్నేహా, మీ యొక్క ఉత్తరం చదువుటకు కొంచెం వేదనకరముగాను దుఃఖముగాను ఉన్నది. ఒక వైపు స్నేహితురాలు విడిపోవుట, మరో వైపు ప్రాణానికి ప్రాణముగా మెలిగిన స్నేహితురాలు, తప్పుడైన ఉద్దేశముతో మెలిగినదే అనే వేదన. స్నేహా, మీరు వేదనపడుట, చింతించుట, ఎందుకు భయపడుట వంటివి చెయ్యకూడదు. తప్పుడైన సంబంధం అనేదానిని గ్రహించినవెంటనే, మీరు ఆ సంబంధమును త్రుంచివేసారు. కాబట్టి ఆ సంబంధమును గురించి చింతించకండి. మీరు కనికరపడి మరల మాట్లాడినట్లయితే మెలిగినట్లయితే, మీరు లేవలేని ఒక వెడల్పైన లోతైన పాతాలాన్నికి పడిపోతారు. ఇద్దరు స్నేహితుల మధ్య గల బంధం అనేది వేరు; ఇటువంటి తప్పుడైన సంబంధం అనేది ఆపదకరమైనది. దీనిని పలువురు సహజమే అని, తప్పు కాదని ఇది ఒక రకమైన ప్రేమ అని చాలా తప్పుడైన అర్థమునకు చెందినది. ఇటువంటి అమ్మాయితో అమ్మాయి తప్పుగా దగ్గరగా మెలగుట విషాదముగానే ముగియును. ఇది ఒక పాప చర్య. క్యాన్సర్ వంటి రోగములు ఏర్పడి శరీరములో పలు అవయవములను ప్రభావితము చేసి నిర్వీర్యము చేసి ప్రాణమును తీసివేసేటట్లు ఇటువంటి తప్పుడైన సంబంధము నిజమైన స్నేహమును ప్రభావితము చేసి, అందరు స్నేహితులను తప్పుడైన సంబంధములో పాల్గొనునట్లుచేయు అమ్మాయిగా మార్చివేయును.



## స్నేహ మీరు చెయ్యవలసినది...

ఈ సంబంధమునుంచి బయటికి వచ్చినది చాలా మంచి చర్య, కాని మరల వారిని చూచుట, మాట్లాడుట తప్పించినట్లయితేనే, మీరు ఈ దిగ్భ్రాంతినుంచి బయటికి వచ్చుటకు సాధ్యపడుతుంది.

ఎటువంటి తప్పుడైన మనస్సాక్షికి స్థానమివ్వకండి.

ఒక స్నేహితురాలియొక్క సంబంధమును ప్రేరేపించినది, ఆమెకి వేదనను ఇచ్చున్న అని ఆలోచించవద్దు. పాముకు పాపము చూచుట తప్పు: అది మిమ్మల్ని కాటువేసి మీ యొక్క ప్రాణాన్నే తీసివేయును.



ఆమె తప్పుడైన నిర్ణయము తీసుకొనునేమో అని భయపడకండి. దేవుని యొక్క ఆలోచనను సలహాకు తగిన విధంగా మీ యొక్క స్నేహితురాలు వెళ్ళినట్లయితే ఈ ఆపదకరమైన సంబంధము మరియు ఆలోచననుంచి బయటికి వచ్చుటకు సాధ్యపడుతుంది.

కాబట్టి విద్యార్థినీల దగ్గర ప్రేమ, వారి భవిష్యత్తును గురించిన ఆలోచన కలిగిన మంచి అధ్యాపకుని వద్ద లేదా మీ Senior అక్కలు లేదా బాగా ప్రార్థించే అనుభవము కలిగి మంచి సలహాను ఇచ్చే వ్యక్తివద్ద మీ యొక్క స్నేహితురాలిని తీసుకొని వెళ్లునప్పుడు. మీ యొక్క స్నేహితురాలు ఈ తప్పుడైన ఉద్దేశము మరియు బంధమునుంచి బయటికి వచ్చుటకు సాధ్యపడుతుంది.





దీనిని మీరు చేసేటప్పుడు, మీ యొక్క మనస్సు మరలా చదువుమీద శ్రద్ధ వహించుటకు సాధ్యపడుతుంది.

యేసు క్రీస్తు వలన క్షమించలేని పాపమంటూ ఏదీ లేదు. ఆయన కనికరముచేత కడబడని పెద్ద పాపము లేదు.

ఇప్పుడు మీరు స్నేహితురాలిని విడుచుట అవసరము. ఇది పాపమైన చర్య అనేదానిని వారు గ్రహించవలెను.

ఆ పాపచర్యనుంచి బయటికి వచ్చుటకు ఇష్టపడినట్లయితే, యేసు ఖచ్చితంగా అద్భుతమైన విడుదలను అనుగ్రహించును.

## స్నేహా, ఒక వేళ ఈ విషయమును మీరు నిర్లక్ష్యముగా వదిలివేసినట్లయితే...

ఈ సంబంధము బాగా ఆపదకరమైన మార్గమునకు మిమ్మల్ని తీసుకొని వెళ్లును.

మీ స్నేహితురాలివలే మీరు కూడ మారుటకు అవకాశము కలదు.

మీ ఇద్దరి వలన మీ యొక్క కళాశాలలో గల విద్యార్థినులు బాధించబడెదరు. వారి ద్వారా సమాజము ప్రభావితమవును.

రాబోవు యవ్వన సమాజము బాధింపునకు గురయ్యి, పాపములో మునుగుటకు అవకాశము కలదు.

**కాబట్టి జాగ్రత్త!** ఇటువంటి చర్యలు మొలకగా ఉండేటప్పుడే త్రుంచివేయవలెను. ఎదగనిచ్చినట్లయితే మ్రానుగా మారి, వృక్షముగా మారి, వేళ్ళూనుకొని ఊడలచెట్టుగా మారి, ఒక సమాజమునే ప్రభావితముచేయును.
**కుమారుడు మిమ్మును స్వతంత్రలనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రలై యుందురు** (యోహాను 8:36)
**అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రలనుగా చేయును** (యోహాను 8:32)

### ఒక చిన్న శిక్షణ

స్నేహా, మీరు ఈ అగాధములో పడకుండునట్లు మిమ్మల్ని కాపాడుకొంటూ, మీ యొక్క స్నేహితురాలిని ఈ పాపమునుంచి బయటికి తీసుకొని వచ్చి. ఇంకా ఇతర అమ్మాయిలు కళాశాలలో ప్రభావితము కాకుండునట్లు ప్రార్థన చెయ్యండి. మీ యొక్క కళాశాలలో ఒక చిన్న ప్రార్థన బృందము ప్రారంభించి, కళాశాల ముగిసిన తరువాత లేదా విరామ సమయము 10 లేదా 15 నిమిషములు ప్రార్థించుటకు ముందడుగు వెయ్యండి. మీ యొక్క కళాశాలలో ఒక పెద్ద మార్పు కలుగును. అందరు స్నేహితురాళ్ళవలె ప్రేమ, తప్పుడైన సంబంధము, సొమ్మసిల్లుట వంటి కార్యములలో శ్రద్ధ వహించకుండా, పూర్తిగా చదువు మీద శ్రద్ధ వహించుటకు సాధ్యపడుతుంది. ప్రార్థించండి! జయమును పొందుకొనెదరు! ■



# జయం నిశ్చయం!

**ఈ దానియేలు దర్యావేషు ప్రభుత్వ కాలమందును పారసీకుడగు కోరెషు ప్రభుత్వకాలమందును వర్ధిల్లెను.** (దానియేలు 6:28). దానియేలు ఒక జయముకలిగిన ఒక మనిషిగా ఉండెను అని లేఖనము చెప్పుచున్నది. కాని ఆయన యొక్క యవ్వనప్రాయములో పలు ఓటములను, ఏమార్పులను ఎదుర్కొనిన ఒక యవ్వనస్థునిగా ఉండెను. ఇశ్రాయేలు దేశమును, నెబుకద్నెజరు అనే బబులోను దేశపు రాజు దండయాత్రచేసి, ఆ దేశమును నాశనంచేసి అక్కడనుంచి అనేకులను బానిసలుగా తీసుకొనివచ్చెను. అందులో యవ్వనస్థులైన షద్రకు, మేషాకు, అబేద్నెగో అనే యవ్వనస్థులతో పాటు దానియేలు ఒకరు. యవ్వనస్థునిగా తన తల్లిదండ్రులను కోల్పోయి, స్వంత దేశమును వదిలి అన్యదేశములో ఒక బానిసగా వచ్చినవారు దానియేలు. 'ఆశీర్వాద యెరూషలేము దేశమునుంచి బానిసగా ఈ దేశమునకు కొనిపోబడినవారే' అని ప్రారంభములో సొమ్మసిల్లిపోయి ఉండియుండవచ్చును. కాని అదే దానియేలును దేవుడు కొంచెం కొంచెముగా హెచ్చించి, దేశాధిపతులు, ప్రధానులకు పైన హెచ్చించి రాజుకు తరువాత స్థానములో ఉంచెను. రాజుకు సలహాలు ఇచ్చే స్థాయికి ఆయన యొక్క కార్యము జయముగా ఉండినది అని లేఖనము చెప్పుచున్నది.



యవ్వనప్రాయములో గొర్రెలు మేపుచుండిన దావీదును దేవుడు ఎన్నుకొని ఆయనను రాజుగా హెచ్చించిన సంఘటన మనము లేఖనములో చూచుచున్నాము.



తన తల్లి తండ్రిని కోల్పోయి అనాధగాచేయబడిన ఎస్తేరు అనే యవ్వనకుమార్తె, 'అన్య దేశములో, బానిసగా ఉండే నేను, ఎలా జీవించబోవుచున్నాను' అని తలంచియుండవచ్చును. కాని 127 దేశములకు రాణిగా హెచ్చించి ప్రభువు ఆమెను ఆశీర్వదించిన సంఘటన లేఖనములో చెప్పబడియున్నది.



తన దేశములోనుంచి తన సహోదరుల ద్వారా అమ్మివేయబడి అన్య దేశమునకు బానిసగా కొనిపోబడిన యోసేపు అనే యవ్వనస్థుడు తన తండ్రినుండి విడదీయబడ్డాడు, అపనింద మోపబడి జైలులో బంధించబడి, అన్నింటిని కోల్పోయి నిలబడిన పరిస్థితిలో దేవుడు ఐగుప్తు దేశములో రాజుకు తరువాతి స్థానములో హెచ్చించిన సంఘటన లేఖనములో వ్రాయబడియున్నది.

నేటికి అదే దేవుడు అద్భుతము చేయువారిగా ఉన్నారు. మీరు వ్రాయబోవు పరీక్షలో మీకు విజయము నిశ్చయము అని మిమ్మల్ని చూసి చెప్పుచున్నారు. దానియేలు యొక్క కార్యమును జయముకావించిన దేవుడు మీకు కూడ చెయ్యవలెనంతే. దానియేలు వద్ద కొన్ని గుణాతిశయములు ఉండెను. ఆ గుణాతిశయములను మీ వద్ద కూడ ఉండవలెను (దానియేలు 6:4).



## నిందారహితమైన జీవితము:

దానియేలు నిందకలిగినవాడు అనే వేతులు చూపి చెప్పే స్థాయికి జీవించకుండా పరిశుద్ధతగల. నిజాయితీగల జీవితమునకు తనను అప్పగించుకొనినందువలన దేవుడు ఆయనను హెచ్చించారు. మీ యొక్క ఇష్టముచొప్పున జీవించి, ఈ లోకమును అనుభవించవలెను అని ఇష్టప్రకారము ఇహలోక విషయములకు వెనుక వెళ్ళేవారిని దేవుడు హెచ్చించుటకు సాధ్యపడదు. మీ జీవితములో పరిశుద్ధత అవసరము. ఏలయనగా యేసు పరిశుద్ధతకలిగిన దేవుడు. దానియేలు ఆ దేశములోనికి వచ్చినప్పుడు, 'నేను పాపమునకు స్థానమివ్వను, నన్ను అపవిత్రపరచుకొనుటకు స్థానమివ్వను' అని ఒక నిర్ణయము తీసుకొని అప్పగించుకొనినందువలన ప్రభువు ఆయనను హెచ్చించారు (దానియేలు 1:8).

**ప్రార్థన జీవితము:** దానియేలు ప్రతిరోజు 3 పూటల ప్రార్థించే అలవాటు కలిగిన వ్యక్తిగా ఉండెను. ఆ దేశములో ప్రార్థించకూడదు అని చట్టం వచ్చినను తాను చేయుచుండిన ప్రకారము చేసెను. మీరు కూడ దానియేలు వలె ప్రతిరోజు ప్రార్థించుటకు అప్పగించుకొనవలెను. ఉదయము సాయంత్రము లేఖనము చదివి ప్రభువు వెదకునప్పుడు విజయమును అనుగ్రహించి హెచ్చించును.



**విశ్వాస జీవితము:** దానియేలు విశ్వాసము కలిగిన వ్యక్తిగా ఉండెను (దానియేలు 6:23). సింహపు గుహలో వేయబడినను సింహము నాకు కీడుచెయ్యదు, ప్రభువు నన్ను బయటికి తీసుకొనివచ్చును అని విశ్వసించెను. ఆయనకు దేవుని మీద ఉండిన విశ్వాసముచేత దేవుడు ఆయనకు తోడు ఉండి నడిపించారు. మీరు కూడ ప్రభువు మీద విశ్వాసముంచునప్పుడు మీ వలన విజయమును పొందుటకు సాధ్యమవుతుంది. యేసు క్రీస్తు మీద విశ్వాసముంచినట్లయితే మీరు సిగ్గుపరచబడరు. మనుష్యులను నమ్మి, స్వంత బలమును నమ్మి మోసపోకుండా, ఆకాశమును భూమిని సృజించిన ప్రభువు మీద విశ్వాసము ఉంచునప్పుడు మీ జీవితములో ఆశీర్వాదమును, హెచ్చింపుదలను మీరు చూచెదరు.

**ప్రత్యేకమైన ఆత్మ:** దేవుడు తనయొక్క పరిశుద్ధ ఆత్మను ఆయనకు ఇచ్చి (దానియేలు 6:3) ఆ పరిశుద్ధాత్మని ద్వారా బయలుపరచబడి నడిపించారు. పరిశుద్ధాత్ముని ద్వారా నింపబడునప్పుడు. ఆయన యొక్క జ్ఞానము మిమ్మల్ని ఆవహించును. పరిశుద్ధాత్ముడు నడిపించవలసిన ఆత్మను చూపించి, మీరు ఏమి చదవవలెను. ఎలా చదవవలెను, భవిష్యత్తు ఏమి అనేదాని గురించి అవగాహన కల్పించును. పరిశుద్ధాత్ముని మీ యొక్క జీవితములో స్థానమివ్వండి.

ఈ గుణాతిశయములు అని దానియేలులో ఉండినందువలన ఆయన ఒక విజయము కలిగిన జీవితమును జీవించుటకు సాధ్యమైనది (దానియేలు 6వ అధ్యాయము).

ప్రియమైన కుమారుడా(రై), మీ అపజయమును జయముగా మార్చుటకు, ఏమార్పులను ఆశీర్వాదములుగా మార్చుటకు సాధ్యమగును. నేడు పరీక్షను గురించిన భయముతో. నమ్మకమును కోల్పోయియున్నారు? మీకు ఒక క్రొత్త నమ్మకమును ఇచ్చి క్రొత్త ప్రారంభమును మీ జీవితములో ఆయన ద్వారా స్థాపించుటకు సాధ్యమగును. ఓటమి, ఏమార్పులు, మీరు ఎదురు చూచిన మార్పులు లభించలేదు. నాకు ఈ పాటము కష్టము, నేను పేద కుటుంబము, ఆర్థిక వనరులు లేవు, మనుష్య బలము లేదు అని మానసిక సొమ్మసిల్లుతో ఉండే మిమ్మల్ని చూచే చెప్పుచున్నారు. అన్నింటిని కోల్పోయి ఒక బానిసగా వచ్చిన యవ్వనస్థుని ఒక దేశములో అధికారిగా హెచ్చించుటకు సాధ్యమైనట్లయితే, మిమ్మల్ని ఆయన హెచ్చించుటకు సాధ్యమవును. మీ యొక్క కుటుంబమును హెచ్చించుటకు సాధ్యమవును.

**పిల్లలారా, మిమ్మల్ని జయించి సాధించేవారిగా మార్చుటకు ప్రభువు శక్తి కలిగినవారిగా ఉన్నారు. ఇంతవరకు నీవు ఎలా ఉండినను పరవాలేదు; స్నేహితులతో కలిసి తప్పుడైన అలవాట్లలో పాలుపంచుకొని నీ చదువును చెరిపివేసుకొని. సమయమును వ్యర్థాచేసుకొని, సామాజిక మాధ్యమాల ద్వారా ఏర్పడిన సంబంధములవలన నీ జీవితమును నశింపజేసుకొని నీ పరిశుద్ధత ప్రభావితమైనందువలన నీవు చదువుటకు సాధ్యపడకుండా, సాధించలేకుండా నీలో పలు పోరాటములతో ఉండే నువ్వు, నేడు నీ జీవితమును నా వద్ద ఇవ్వు అని యేసు అడుగుచున్నారు. నీ జీవితమును ఆయన వద్ద ఇచ్చినట్లయితే చాలును. నిన్ను సాధకునిగ జయము పొందినవానిగా/ పొందినదానిగా మార్చుటకే అని యేసు చెప్పుచున్నారు. నేడు నిన్ను అప్పగించుకొను. నీ జీవితమును దానియేలు వలె జయముగల, ఒక విజయముకలిగిన జీవితముగా అమర్చబడును. నీవు విజయమును పొందుకొనుట నిశ్చయము...!■**



# పైకి ఎగురు

నేటి సమాజములో వేచియుండుట అనేది మిక్కిలి కఠినమైన పనిగా తెలియుచున్నది. కాని మన యొక్క జీవితములో దర్శనములు ప్రణాళికలు నెరవేరవలెనంటే వేచియుండుట మిక్కిలి ఆవశ్యకము. గ్రద్ధ సరాసరిగా 70 సంవత్సరముల వరకు జీవించగలిగినది. తన యొక్క జీవిత కాలంలో 40 వయస్సు వచ్చేటప్పుడు గ్రద్ధ యొక్క గోళ్ళు వృద్ధాప్యమునకు గురయ్యి ఆహారమును సంపాదించుటకు సాధ్యపడదు. ఇంకా తన యొక్క రెక్కలు లావయి ఎగురుటకు సాధ్యపడకుండా ఉండును. ఈ పరిస్థితిలో ఇంకా తన యొక్క పాత స్థితికి మరలి పైకి ఎగురుటకు కొండపైకి వెళ్ళి క్రొత్త గోళ్ళు, క్రొత్త రెక్కలు ఎదుగుటకు వేచియుండును. ఈ వేచియుండే సమయము గ్రద్ధలకు ఎక్కువ నొప్పిని కలిగించును. వాటన్నిటిని సహించికొన్నప్పుడు మాత్రమే గ్రద్ధ క్రొత్త బలమును పొందుకొనుటకు ఇంకా పైకి ఎగురుటకు సాధ్యపడుతుంది.

మీ యొక్క జీవితములోను దేవుని యొక్క ప్రణాళికలు దర్శనములు నెరవేరవలెనంటే. మీకు ముందు ఉండే సవాళ్ళు, శ్రమలు, నిందలు, అవమానములు వీటన్నిటిని సహించి ప్రభువు యొక్క పనికొరకు వేచియున్నప్పుడు, ఆయన మిమ్మల్ని ఖచ్చితంగా హెచ్చించును. వేచియుండె సమయము అనేది వృధ్ధా సమయము కాదు. దేవుడు మిమ్మల్ని రూపొందించే సమయము అనేదానిని అర్థం చేసుకొనవలెను.

యోసేపును ప్రభువు తనమీద ఉంచుకొనియున్న ప్రణాళిక నెరవేరుటకు దాదాపుగా 13 సంవత్సరములు వేచియున్నారు. ఆ రోజులలో అతను ఎన్నో శ్రమలను సహించారు. భవిష్యత్తును గురించి పెద్ద కలల్తో



ఉండిన యోసేపుకు అతని యొక్క జీవితములో అన్ని వ్యతిరేకముగా ఉండినది. ఆదరించవలసిన కుటుంబికులు బానిసగా అమ్మివేసారు. అదిమాత్రము కాకుండా ఐగుప్తులో ఎన్ని అవమానములు, ఏమార్పులు వీటన్నిటిలోను ప్రణాళికలు నెరవేరుటకు ఓపికతో సహించాడు. అతని ఎదురుచూపు వ్యర్థము కాలేదు. తగిన సమయమునందు ప్రభువు అతని యొక్క బంధకమును మార్చి ఐగుప్తు దేశము మొత్తాన్నికి అధికారిగా హెచ్చించారు.

ప్రభువు మీ మీద ఉంచియున్న ప్రణాళికలు ఖచ్చితంగా ఒకరోజు నెరవేరును. ప్రభువునందు, సొమ్మసిల్లిపోకుడి, ఏలయనగా "యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు." (యెషయా 40:31). యోసేపు ప్రభువు పనికొరకు వేచియుండుట మాత్రమే కాదు ఆయన నన్ను హెచ్చించును అనే నమ్మకముతో ఉన్నారు. ఆయన దేవుని ద్వారా హెచ్చించబడ్డాడు. వేచియుండిన రోజులలో ఆయన ప్రభువు తనను బలపరచి, దేవుని ప్రణాళికను నెరవేర్చారు. ప్రభువు మీ మీద ఉంచిన దర్శనము ప్రణాళిక నెరవేర్చబడలేదు అని కలతచెందకుడి. ప్రభువునందు మిమ్మల్ని బలపరచి ఆయన యొక్క సమయము కొరకు వేచియుండి మిమ్మల్ని ఆయన రూపొందించుటకు అప్పగించుకొనండి. ప్రభువు ఖచ్చితంగా మిమ్మల్ని గ్రద్ధ వలె పైకి ఎగురునట్లు చెయ్యును.



ఇశ్రాయేలు ప్రజలను నడిపించునట్లు దేవుడు, సౌలు మీద పెద్ద దర్శనమును కలిగియుండెను. కాని సౌలు రాజు ప్రభువు తన మీద కలిగియున్న దర్శనమును గ్రహించుకొనలేదు తొందరపడి. "దహన బలులను సమాధానబలులను నా యొద్దకు తీసికొని రమ్మని చెప్పి దహనబలి అర్పించెను" (1 సమూయేలు 13:9). ఇందువలన ప్రభువు సౌలు మీద కలిగియున్న దర్శన ప్రణాళికను నెరవేర్చలేకుండా పోవుటవలన దావీదును ఎన్నుకొనవలసిన పరిస్థితి ఏర్పడినది. మీ మీద దేవుడు కలిగియున్న ప్రణాళికలు నెరవేరవలెనంటే సహనముతో ప్రభువు యొక్క సమయము వచ్చువరకు వేచియుండవలెను.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా, మీ చుట్టూ ఎన్ని పోరాటములు, ఇక్కట్లు వచ్చినను సహనముతో వేచియున్నప్పుడు ప్రభువు మిమ్మల్ని ఖచ్చితంగా హెచ్చించును. కాబట్టి పరిస్థితులను చూచి మనస్సు తొట్రపడకుండా యోసేపు వలె ప్రభువు యొక్క సమయము కొరకు వేచియుండినట్లయితే. ఆయన మిమ్మల్ని హెచ్చించుటకు చూచెదరు...!

# సంచలన వార్తలు




Hi friends, అందరు సంతోషముగా ఉన్నారా?
సంచలన వార్తకు అనే ఈ శీర్షికలో
మరల మిమ్మల్ని కలుసుకొనుటలో నాకు
మిక్కిలి సంతోషము.





**ఈ నెల ఒక Special నెల అని చెప్పవచ్చును. ఏమి Specialఅని అడుగుచున్నారా? 'మహిళగా జన్మించుటకే మంచిని చెయ్యవలెనమ్మా' అనే మరాఠీయుల యొక్క వాక్యములకు తగినట్లుగా మహిళగా జన్మించిన మంచి స్వభావము అనే వరకు కలిసి, ప్రేమ, సంతోషం అనే పుష్పముల యొక్క పరిమళములు వ్యాపింపజేయు మహిళలను కొనియాడే నెల. కాబట్టి ఈ శీర్షికను చదివే అందరు మహిళలకు నా యొక్క మహిళలదినోత్సవ శుభాకాంక్షలు !**

ఇది మహిళల నెల అయినందువలన, రెండువేల సంవత్సరములకు ముందు ఇద్దరు మహిళల యొక్క జీవితములో ప్రకృతి అతీతమైన, ప్రపంచమే తిరిగి చూచే స్థాయికి జరిగిన ఒక అద్భుతమును గురించి చూద్దామా? బేతనియ గ్రామమునకు చెందిన మార్తా, మరియ అనే ఈ 2 సోదరిమణులకు లాజరు అనే సహోదరుడు ఉండేవాడు. వీరికి కన్నవారు లేరు. యేసు ఈ కుటుంబమును బాగా ప్రేమించారు. ఒక రోజు, వీరికి ఒక కష్టం కలిగినది. తమ ద్వారా ప్రేమగా పెంచబడిన సహోదరుడైనటువంటి లాజరు అనే వ్యక్తి రోగగ్రస్తుడై పడకకు గురయ్యాడు, ఈ సందేశము యేసయ్యకు చెప్పబడినది. ఆ ఇద్దరు సోదరిలకు ఎలాగైన యేసయ్య వచ్చి సోదరుని స్వస్థపరచును అని ఎదురుచూచుచున్నారు. కాని యేసయ్య నాలుగు రోజుల తరువాత లాజరును చూచుటకు బేతనియ గ్రామమునకు వెళ్ళారు. అప్పుడు లాజరు మరణించియున్నారు, ఆ ఇద్దరు సోదరిలు కన్నీటితో నిలబడగా, యేసయ్య లాజరు ఉండిన సమాధిని తెరవమని చెప్పి 'లాజరు బయటికి రా' అని పిలిచారు. లాజరు మరలా సజీవుడై తిరిగి వచ్చాడు.








**ఇది అందరికి తెలిసిన ఒక అద్భుతమే కదా దీనిని ఎందుకు చెప్పుచున్నానని తలంచుచున్నారా? ఈ అద్భుతమును లేఖనములో చదివేటప్పుడే ఎంత Stunningగా ఉన్నది Friends… మనము ఉండే ఈ కాలములో ఇదే విధముగా అద్భుతములు జరుగుచున్నది అని చెప్పినట్లయితే నమ్ముతారా?**

మనకు Recentగా అమెరికానుంచి ఒక సంచలన వార్త లభించియున్నది. అమెరికాలో గల Texas రాష్ట్రములో గల ఒక ఆసుపత్రిలో జెరెమీ అనే యవ్వనస్థుడు వైద్యునిగా పనిచేయుచున్నాడు. ఈయన యేసయ్యను మిక్కిలి ప్రేమించి, ఆయనను విశ్వసించేవాడు. ఒక రోజు చాతిపట్టేసి ఊపిరి ఆడని ఒక వ్యక్తిని జెరెమి యొక్క వైద్య బృందము వద్ద కొందరు తీసుకొని వచ్చారు. జెరెమీతో కూడ ఆయన యొక్క వైద్య బృందము ఆ వ్యక్తిని కాపాడుటకు cpr, shock treatment, compressions వంటి పలు ప్రయత్నములను తీవ్రముగా చేశారు. దాదాపుగా 25-30 నిమిషములు పోరాడి ఫలితములేదు. ఆ వ్యక్తి యొక్క హృదయము కొట్టుకొనుట మానివేసింది. Pulse లేదు. ఆయన మరణించుటను చూసిన వైద్యులు ప్రయత్నమును మానివేసి, మరణము కొరకైన Report వ్రాయుటకు సిద్ధపడ్డారు. కాని, జెరెమీవద్ద "నీవు ఇతని కొరకు ప్రార్థించు" అని ప్రభువు మాట్లాడారు. ఆ వ్యక్తికి Compression చేయుచుండిన జ ఎరెమీ అదే పరిస్థితిలో విశ్వాసముతోను, మరణమును ఎదిరించి "మరణమా ఈ వ్యక్తి మీద నీకు అధికారం లేదు" అని 'యేసు క్రీస్తు యొక్క నామములో ఇతని యొక్క జీవము మరలా వచ్చునుగాక్మ' అని అధికారముతో ప్రార్థించారు.

ఏమి ఆశ్చర్యం! వైద్యుడైన జెరెమీ చేతులమీద విద్యుత్తు వంటి దేవుని యొక్క శక్తిప్రవేశించింది, మరణించియున్న ఆ వ్యక్తిలోనికి వెళ్ళి. మరు క్షణములోనే ఆ వ్యక్తి యొక్క హృదయము కొట్టుకొనుటకు ప్రారంభించినది. Pulse rate ఎక్కువగుటకు ప్రారంభమయ్యింది. ఆయన యొక్క జీవము ఆయనలోనికి వచ్చినది.






మనము ఆరాధించే యేసు క్రీస్తు నేటికి జీవించుచున్నారు అనే దానికి ఈ అద్భుతము ఒక అతిపెద్ద సాక్ష్యము.

చూశారా friends, అన్ని ముగిసినది ఇక సాధ్యపడదు అనే పరిస్థితిని దేవుని యొక్క శక్తి సాధ్యపరచినది. ఒక వేళ మీరు కూడ ఇటువంటి పరిస్థితిలోనికి వెళ్ళినయెడల వైద్యులు జెరెమి వలె విశ్వాసముతో పరిస్థితిని చూచి మాట్లాడండి. అద్భుతమును చూచెదరు.

**యవ్వనస్థుడైన జెరెమీ అనే యవ్వనస్థుడిని ప్రభువు వినియోగించినట్లుగానే, నేడు యవ్వనస్థులైన మనల్ని వినియోగించుటకు ఇష్టపడుచున్నారు. అందుకు జెరెమియా వలె విశ్వాసము, దేవుని యొక్క శబ్దమును వినే అలవాటు మనకు కావలెను. ఈ లోక శబ్దమును మనలో ఎక్కువైనప్పుడు ప్రభువు యొక్క శబ్దమును వినుటకు సాధ్యపడదు. కాబట్టి ఈ లోక విషయములను త్రోసివేసి, యేసయ్యకు ప్రథమ స్థానమునిచ్చి కలిసియుండెదము. మన చేతులద్వారా మరణించిన వారిని సజీవునిగా లేపుటకు దేవుడు Readyగా ఉన్నారు! ఏమండి మీరు Readyనా? ■**

Seeds of Revival

# ఉజ్జీవపు విత్తనములు!



## దావీదు సుందరానందం

అంత్యకాల ఉజ్జీవ రోజులలో జీవించుచున్న ప్రియమైన స్నేహితుల్లారా! నాటి మిషనరీలయొక్క త్యాగం మరియు వారియొక్క అప్పగింపుతో కూడిన జీవితము, వారు వేళ్ళిన స్థలమంతా పెద్ద తాకిడిని కలిగించింది. బసచేయుటకు స్థలములేక, సరైన ఆహారము లేక, కాలములోని పరిస్థితులను సహించి, భాషలను నేర్చుకొని, అడవులు, కొండలు, ఎడారి







అనే పలు కఠిణమైన బాటలలో క్రీస్తు ప్రేమ నిమిత్తము వచ్చే ఇక్కట్లను ఎదుర్కొని, అవమానములను సహించుకొని వెనుతిరగకుండా హత సాక్షిగా మరణించారు. గడచిన నెల హెన్రీ మార్టిన్ వారి యొక్క మిషనరీ ప్రయాణమును తెలుసుకున్నాము. ఈ నెల తమిళనాడుకు చెందిన దావీదు సుందరానందంగారిని గురించి చూద్దాం.

దావీదు సుందరానందం పాతపేరు చిన్నముత్తు. ఇతను తిరునల్వేలి జిల్లా సాతాన్‌కులం ప్రాంతములో గల ఒక గ్రామములో 1771వ సంవత్సరము జన్మించారు. ఇతను చిన్నవానిగా ఉన్నప్పుడు. అకస్మాత్తుగా కలిగిన రోగమువలన ఇతని యొక్క కన్నవారు మరణించారు. ఇతని యొక్క 17వ వయస్సులో ఇతనియొక్క కార్యములు అత్తగారికి నచ్చనందువలన, ఇతను విజయరామాపురం గ్రామమును వదిలి వెళ్ళి సాతాన్‌కులం వరకు నడచివెళ్ళి అక్కడనుంచి బొగ్గుకర్ర తీసుకొని వెళ్ళుచుండిన ఎద్దుల బండిలో రాజాపాళ్యం వెళ్ళి, తరువాత అక్కడనుంచి తంజావూరుకు వెళ్ళారు. తంజావూరు వెళ్ళిన ఇతను ఒక అంగడిలో పనికి చేరారు. అప్పుడు ఒక రోజు గురువుగారైన క్రిస్టియన్ పేరుకలిగిన స్వాట్స్ అయ్యర్ గారు వీదులలో నిలబడి చేసిన సువార్త పని ద్వారా ఆకర్షించబడిన ఇతను, యేసు క్రీస్తుని గురించి విని, యేసయ్యను సొంత రక్షకునిగా అంగీకరించి, 1790వ సంవత్సరం దావీదు సుందరానందం అనే పేరులో బాప్తిస్మము పొందుకొన్నారు. తరువాత దావీదు సుందరానందం విశ్వాసములో క్రీస్తుకి మంచి యుద్ధ

సేవకునిగా పనిచేయుటకు తనను అప్పగించుకున్నారు. స్వార్ట్స్ అయ్యగారు తాను వెళ్ళే స్థలమంతా దావీదు సుందరానందమును తనతో తీసుకొని వెళ్ళేదరు.

దావీదు సుందరానందం తన స్వంత ఊరికి వచ్చి క్రీస్తు సువార్త పనిని ప్రకటించారు. ఇందువలన విజయరామపురములో ఇతని యొక్క కుటుంబికులకు చెందిన 18 మంది బాప్తిస్మము పొందుకొన్నారు. వీరు ప్రభువుని ఆరాధించుటకు ఆలయము అవసరము అయినందు వలన తాటి ఆకుతో నిర్మించబడిన ఆకుల ఆలయం ఒకటి నిర్మించబడినది. దావీదు సుందరానందం గారు సాతాన్‌కులమునకు చుట్టు ప్రక్కల గల గ్రామములలో సువార్త పనిని చేయుటకు ప్రారంభించారు. ఇందువలన పలువురు యేసు క్రీస్తుని అంగీకరించారు. ఇందువలన 1797వ సంవత్సరం అక్టోబరు నెల షణ్ముగమునకు చెందిన 40 మందికి బాప్తిస్మము ఇవ్వబడినది. కాబట్టి వారు ప్రభువును ఆరాధించుటకు షణ్ముగపురమునకు తాటి ఆకులతో గుడిసెను నిర్మించి ఆలయమును ఏర్పాటు చెయ్యడమైనది. దావీదు సుందరానందం ఉపదేశకుడు తిరునల్వేలి యొక్క ఆగ్నేయ ప్రాంతములలో సువార్త ప్రకటనను ప్రారంభించారు. దీని ఫలితముగా అనేకులు క్రీస్తుని అంగీకరించారు. అక్కడ చిన్న ఆలయములు నిర్మించబడినది.



దీనిని చూచుచుండినవారు దావీదు సుందరానందాన్నికి వ్యతిరేకముగా తీవ్రమైన వ్యతిరేకతను తెలియజేశారు. కాబట్టి కొద్ది గ్రామములలో నిర్మించబడిన ఆలయములను నిప్పుచేత కాల్చివేశారు. గ్రామములనుంచి క్రైస్తవులు వెలివేయబడ్డారు, అవమానపరచబడ్డారు, జీవనాధారములు లాక్కొనబడినది. ప్రాణమునకు, కుటుంబికులకు ఉత్తరవాదము లేకుండా పోయినది. ఉపద్రవములనుంచి విడిపించబడి ప్రశాంతముగా జీవించుటకు కోరారు. కాబట్టి క్రైస్తవులు భద్రత కొరకు ఉండవలెను అనే మంచి ఉద్దేశముతో ఒక నేలను కొని, ఆ స్థలములో క్రైస్తవులు బసచేశారు. వారికి ఒక చిన్న ప్రార్థన మందిరం నిర్మించబడినది. 1799వ సంవత్సరం సుమారు 28 క్రైస్తవ కుటుంబములు విజయరామపురం షణ్ముగపురమును వదిలి బయటికి వెళ్ళి ఇళ్లను నిర్మించుకొని నివాసమున్నారు. ఇది పూర్తిగా క్రైస్తవులు కలిగిన మొదటి ఊరు అయినందువలన దావీదు సుందరానందం కోరిక చొప్పున అది మొదటి ఊరు అని పేరుపెట్టబడినది. అది క్రైస్తవులకు ఒక ఆశ్రయముగా ఉండినది. 1800లో మొదటి ఊరు 200 క్రైస్తవులను కలిగిన గ్రామముగా హెచ్చించబడినది.

1801వ సంవత్సరము పాంచాల కురుచ్చిలో జరిగిన ఘర్షణలో, క్రైస్తవులమీద తాకిడి చేసి, వారి ఇండ్లను అగ్నికి ఆహుతిచేసి, అనేకులు చంపబడినందువలన, మొదటి ఊరు ఆలయము అగ్నికి ఆహుతి అయినది. 1802వ సంవత్సరము ఏప్రిల్ మొదలుకొని 1803వ సంవత్సరము జూన్ నెలకు మధ్యలో 70 గ్రామములకు చెందిన 5382 మంది గురువుగారయిన కర్పగం సత్యానాదన్ ద్వారా బాప్తిస్మం పొందుకొన్నారు. ఈ కాలక్రమములో ప్రజల మధ్యలో మహా గొప్ప ఉజ్జీవము కలిగినది. ఇందులో దావీదు సుందరానందం పాత్ర కార్యాచరణ ఎక్కువగా ఉండినది. పరిశుద్ధ సంఘము పెరిగినది. వ్యతిరేకులు క్రైస్తవులను వచ్చి ఎంతగా వెలివేసారో ఆ స్థాయికి క్రైస్తవులు పెరిగారు.

అయినను సువార్త వ్యతిరేకులు క్రైస్తవుల యొక్క వస్త్రములను పట్టణములలో దూరి, 1803వ సంవత్సరం మే నెల 22వ రోజు మొదటి ఊరితో పాటు పలు క్రైస్తవ గ్రామములలో నిర్మించబడిన ఆలయములలో అగ్నికి ఆహుతిచేసి, క్రైస్తవుల యొక్క ఇల్లు అగ్నిచేత కాల్చివేయబడినది. పలు గ్రామములు కాల్చివేయబడి. పలు ఇక్కట్లను ఎదుర్కొనినను, క్రైస్తవులు వెనుతిరగకుండ విశ్వాసములో ధృఢముగా నిలిచారు. వారిని దావీదు సుందరానందం ధైర్యపరచారు.

దీనిని చూసిన వ్యతిరేకులు దావీదు సుందరానందమును హత్యా చేయుటకు కుట్ర పన్ని ప్రణాళిక సిద్ధంచేశారు. ఈ పరిస్థితిలో బెత్లెహేము అనే గ్రామములో జరిగిన పండుగకు వెళ్ళినప్పుడు. తాంత్రికుల యొక్క వంచించే ఆలోచనల వలన, తినే ఆహారములో విషం కలుపబడి ఇవ్వబడినది. దీనిని ఎరుగకుండా ఆహారమును తీసుకొనిన దావీదు సుందరానందం, 1806వ సంవత్సరం బెత్లెహేము అనే గ్రామములో తనయొక్క 36వ వయస్సులో అకాల మరణముచెందారు. దావీదు సుందరానందం గారు తిరునల్వేలియొక్క మొదటి హత సాక్షిగా మరణించారు.

**దీనిని చదువుచున్న ప్రియమైన తమ్ముడు, చెల్లెలు! ఈ కాలములో నీ యొక్క జిల్లా కొరకు నువ్వే మిషనరీ. ఇక రాబోవు ఉజ్జీవములో సువార్తను మోసుకొని వెళ్ళుటకు సిద్ధపడు! నీ ఉత్తరవాదము, అప్పగింత విస్తారమైన ప్రజలను క్రీస్తువద్దకు తీసుకొని వచ్చును. రాజుయొక్క పని తీవ్రముగా వ్యాపించని!**■







# మరలా చిగురించిన అంజూరపు చెట్టు

ప్రియమైన స్నేహితులకు యేసు క్రీస్తు యొక్క నామములో శుభములు...! 'మరలా చిగురించిన అంజూరపు చెట్టు' అనే ఈ చారిత్రాత్మక శీర్షికలో మిమ్మల్ని కలుసుకొనుటలో చాలా సంతోషం.

అంజూరపు చెట్టు అనగా ఇశ్రాయేలు దేశము మొదటగా ఎలా ఏర్పడినది అనే విషయమును ఈ నెల మనము చూడబోవుచున్నాము.

విగ్రహములను ఏర్పరచి మ్రొక్కే ఒక కుటుంబములో ఉండే ఒక మనుష్యుని దేవుడు ఎన్నుకొన్నారు. ఆయనతో మాట్లాడారు. నేను నీకు చూపించు దేశమునకు వెళ్లు అని ఆజ్ఞను జారిచేశారు. ఆ ఆజ్ఞకు లోబడి ఆ మనుష్యుడు (అబ్రాహాము) వెళ్ళుచున్నాడు ఆయన మాత్రము కాకుండా ఆయన భార్య కలిసి వెళ్ళుచున్నారు.

ప్రభువు అబ్రాహామును చూచి: నీవు నీ దేశమును, నీ జనమును, నీ తండ్రి కుటుంబికులను వదిలి బయలుదేరి, నేను నీకు చూపించు దేశమును వెళ్ళు (ఆదికాండము 12:1). అబ్రాహాము తన భార్య



అయిన శారయిని, తన సహోదరుని యొక్క కుమారుడైన లోతును, తాము సంపాదించియున్న తమ సంపద యావత్తును. హారానులో స్వతంత్రించుకొనియున్న ప్రజలను పిల్లలతోపాటు, వారు కనాను దేశమునకు బయలుదేరి వెళ్ళి, కనాను దేశములోని వెళ్ళారు (ఆది 12:5). వారు వెళ్ళిన దేశము కనాను దేశము.

ఈ ఆజ్ఞకు లోబడిన అబ్రాము మరలా దేవుని ద్వారా అబ్రాహాము అని పిలువబడినవాడు. ఆయన యొక్క భార్య శారాయి తరువాత శారా అని దేవుని ద్వారా పిలువబడెను.

ప్రభువు అబ్రాహాముకు దర్శనములో: నీ సంతతికి ఈ దేశమును ఇచ్చెదను అన్నారు.

అప్పుడు ఆయన తనకు దర్శనమైన ప్రభువుకు అక్కడ ఒక బలిపీఠమును కట్టెను. (ఆది 12:7).

“నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదించెదను విస్తరించెదను” అని వాగ్దానము చేసిన ప్రభువు వీరిని సమస్త విధమైన ఆశీర్వాదములోను మంచి విషయములో విస్తరింపజేశారు. వయసైన కాలములో ఇస్సాకు అనే ఒక కుమారుని అనుగ్రహించారు.

శారా మరణించిన తరువాత ఇస్సాకుకు రెబెకా అనే కుమార్తెను వివాహము చేశారు తండ్రియైన అబ్రాహాము. అబ్రాహాము కాలమునకు తరువాత నీతిమంతుని సంతతిగా ఉండే ఇస్సాకును ప్రభువు ఆశీర్వదించారు. వీరికి ఏశావు, యాకోబు అనే ఇద్దరు కుమారులను దేవుడు అనుగ్రహించారు. ఇద్దరిలోను యాకోబును దేవుడు ఎన్నుకొన్నారు.

ఏశా దేవునిని గురించిన భయములేని జీవితమును జీవించారు. యాకోబు దేవునికి బయపడి జీవించుచున్నాడు ఇందువలన తల్లి రెబెకా యాకోబును స్నేహించెను. రెబెకా యొక్క కోరిక యాకోబుకు ఆశీర్వదించబడవలెను అనేదే అందుకొరకు యాకోబును సలహాను ఇచ్చి తండ్రివద్ద నుంచి ఆశీర్వాదమును పొందుకొనజేసినది.



దీని ద్వారా యాకోబుకు ఏశావుకు మధ్యలో పగ కలిగినది. ‘నన్ను ఏమార్చిన ద్రోహి యాకోబును నేను హత్య చేసెదను’ అని ఏశావు వైరాగ్యముతో ఉన్నాడు. యాకోబు దేశమును వదిలి పరుగెత్తి సిరియా దేశస్థుడైన తన యొక్క మేనమామయైన లాబాను వద్దకు వెళ్ళి ఆశ్రయము పొందుకొన్నాడు. యాకోబును ప్రభువు ఆశీర్వదించి విస్తరింపజేశారు. నలుగురు భార్యలు, 12 బిడ్డలు, ఇందులో 11 మంది మగ పిల్లలు.

ఈ పరిస్థితిలో యాకోబు తన మేనమామను వదిలి విడిపోయి తన స్వంత భూమికి తిరిగి వచ్చాడు. కాని మనస్సులో భయం తన సహోదరుడు ఏశావు తనను చంపివేయును అని. ఈ సమయములోనే దేవుని సన్నిధిలో రాత్రి మొత్తము వేచియుండి **“నీవు నన్ని ఆశీర్వదించితేనే తప్ప మిమ్మల్ని వదలను”** అని పోరాడాడు.

అప్పుడు ఆయన: నీ పేరు ఇక యాకోబు అనబడకుండా ఇశ్రాయేలు అనబడును. దేవునితోను మనుష్యులతోను పోరాడి జయించెను అనెను (ఆది 32:28).

ఇశ్రాయేలుగా మారిన యాకోబు తన సహోదరుడైన ఏశావు యొక్క కన్నులలో దయ కలుగునట్లు చేశారు. ఇశ్రాయేలు తన తండ్రిగారు ఇస్సాకు జీవించిన కనాను దేశములో నివసించెను. ఇశ్రాయేలు ప్రియమైన కుమారునిగా ఉండిన యోసేపును ఆయన సహోదరులు ద్వేషించి హింసించి వ్యాపారులవద్ద అమ్మివేశారు. యోసేపు బానిసగా ఐగుప్తు దేశమునకు కొనిపోబడ్డాడు.

యోసేపు యొక్క సహోదరులు తండ్రియైన ఇశ్రాయేలు వద్దకు వచ్చి తమ్ముడు యోసేపును మరణించినట్లుగా నాటకమాడారు. ఐగుప్తు దేశములో బానిసగా ఉండిన యోసేపును ప్రభువు ఐగుప్తు అధిపతిగా హెచ్చించారు. దేశమందంతటా విపరీతమైన కరువు కలిగినది. ఈ సమయములోనే తాను ఐగుప్తు దేశములో ధాన్యములు కలదని విని ఇశ్రాయేలు తన పిల్లలను పంపాడు. యోసేపుకు నిజము తెలిసినది తనను హింసించి, ద్వేషించి, హత్యచేయుటకు ప్రణాళికను సిద్ధపరచిన నా సొంత సహోదరులను క్షమించి అంగీకరిస్తాడు. ఫలితంగా ఇశ్రాయేలు (యాకోబు) తన కుటుంబముతో ఐగుప్తు దేశమునకు వలసవెళ్లాడు. (యాకోబు) ఇశ్రాయేలు పిల్లలు ఇశ్రాయేలీయులుగా పిలువబడ్డారు. కాబట్టి ఐగుప్తు వెళ్ళిన యాకోబు కుటుంబికులు డెబ్బదిమంది (ఆదికాండము 46:27) ఐగుప్తు దేశములో ఇశ్రాయేలు సంతతివారు మిక్కిలి ప్రబలి, విస్తారముగా పెరిగి ఫలించియున్నారు. దేశము వారితో నిండియుండినది (నిర్గమ 1:7).

**ఇశ్రాయేలును దీవించుట యెహోవా దృష్టికి మంచిది (సంఖ్యా 24:1).**

**ఇశ్రాయేలును దీవించుట ప్రభువు మంచిది అంటే మీరు నేను కూడ ఆశీర్వదించబడెదరు. ఏలయనగా మనము కూడ విశ్వాసముచొప్పున ఇశ్రాయేలీయులే!**

**ఇశ్రాయేలు అనే సంతతి రూపొందిన చరిత్ర ఇప్పటి తరువాత నేటి ఇశ్రాయేలు దేశము రూపొందిన చరిత్రను చూచెదము మిత్రులారా..**

# ఐస్‌క్రీమ్ రాణి



**యవ్వన సాధకులలకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు ! మెరుపు వేగముతో ప్రయాణిస్తున్న ఈ ప్రపంచములో మనము సాధించుటకు సమయమో, కాలమూ, వయస్సు అవసరము లేదు. ఎటువంటి పరిస్థితిలోను నేను సాధించి చూపించగలను అనే మానసిక స్థైర్యము ఉంటేనే చాలును. సాధించి విజయము చూడవచ్చును. అవకాశము మనల్ని వెదకి వచ్చేవరకు కాలము వృద్ధాచెయ్యకుండ, అవకాశమును మనమే సృజించుకొనవలెను, ఇటువంటి తనకొరకైన అవకాశమున రూపొందించుకొని సాధించిన సాధకుల యొక్క జీవితము మీకొరకు.**

రజిని బెక్టర్ (Rajini Bector) పాకిస్తానులో జన్మించిన వ్యక్తి. ఇండియా పాకిస్తాన్ విభజనకు తరువాత రజని కుటుంబము ఇండియాలో వలస వచ్చారు. రజని తన యొక్క వివాహమునకు తరువాత తన యొక్క భర్తతో కలిసి కుటుంబ వాణిజ్యమును నిర్వహించుటకు ప్రారంభించారు. రజని ఇంటిలో ఐస్‌క్రీమ్ మరియు కేకులను తయారుచేసి స్నేహితులు మరియు బంధువుల వద్ద ఇచ్చుచువచ్చారు. ఈమె తయారుచేయు ఆహారములు మిక్కిలి రుచికరముగా ఉండినందువలన రజని కుటుంబము మరియు స్నేహితుల మధ్యలో ప్రఖ్యాతి సాధించుట ప్రారంభమయినది.



కాబట్టి 20,000 పెట్టుబడితో రజని తన యొక్క వంట సామర్థ్యాన్నికి ఒక వ్యాపారముగా మార్చారు. వారి యొక్క ఇంట్లో వెనుక వైపున ఒక చిన్న బేకరిగా ప్రారంభించబడిన వ్యాపారం, రోజులు గడిచే కొలది Mrs. Bector's Food Specialities Limited అనే పెద్ద సంస్థగా మారినది. రుచి మాత్రమే కాకుండా విలువతో, పారంపర్య ఆహారపు సూచనలను ఉపయోగించి వినియోగదారులను ఆకర్షించారు.

1985వ సంవత్సరము తన యొక్క సంస్థను ప్రత్యేక సంస్థగా నమోదు చేశారు. తన యొక్క కుమారునితో కలిసి అతిపెద్ద బిస్కట్ ఉత్పత్తి హాలును స్థాపించారు. రజిని యొక్క సంస్థ కాలక్రమేణా అతిపెద్ద సంస్థగా మారినది. వీరి యొక్క విజయము కారణముగా ఆమె యొక్క భర్త అనేక బెదిరింపులను ఎదుర్కొనినప్పటికిని వాటిని అధిగమించి విజయమును చూశారు.

**20,000 పెట్టుబడితో ప్రారంభించబడిన సంస్థ ప్రస్తుతం 6000 కోట్లకు పైగ షేర్ విలువను కలిగియున్నది. 2021వ సంవత్సరములో పారిశ్రామిక వృత్తి నైపుణ్యాతను తనమును ప్రశంసించి ఆమెకి పద్మశ్రీ అందించబడినది. నేడు రజిని ఇండియా యొక్క ఐస్‌క్రీమ్ రాణి అని పిలువబడుచున్నది.**

**దీనిని చదువుచున్న స్నేహితుల్లారా! రజిని దేశము వదిలి దేశము వచ్చి, పలు ఇక్కట్లను ఎదుర్కొని నేడు సాధకురాలిగా మీ ముందు బలమతో వర్ధిల్లుచున్నది. అవకాశమును వెతుక్కుంటూ ఉండకుండా, అవకాశమును రూపొందించి విజయమును చూశారు. మీరు కూడ మీ కొరకైన అవకాశమును రూపొందించుకొనండి! విజయమును చూడండి!**


యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

## ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**







# ప్రార్థించే హస్తముతో

## మార్చి 2025

**1.** ప్రతిరోజు వ్యాప్తి చెందుచున్న క్రొత్త HMPV (హ్యూమన్ మెట్టా న్యూమో వైరస్) వైరస్ వ్యాప్తి నివారణ పనులను ఇండియా ప్రభుత్వం తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**2.** చైనాలో HMPV **(Human Metanemo Virus)** వైరస్ వేగముగా వ్యాపించుచున్నది. **HMPV** వైరస్ గాలి ద్వారా సులభంగా వ్యాపించతగినది, అందరికి సోకకుండా దేవుడు కాపాడునట్లు ప్రార్థించుదాం.

**3.** ప్రపంచం అంతటా 'స్క్రాప్ టైపస్' రోగములు సంవత్సరమునకు 10 లక్షల మంది ప్రభావితమవుచున్న పరిస్థితిలో ఈ వైరస్ వ్యాప్తిని ఆటంకపరచుటకు పర్యావరణ శాఖ చర్యలను తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**4.** ఈ వైరల్ రోగముచేత ప్రభావితమైనవారు స్వస్థత పొందుకొనునట్లును. ఇది ఇంకను ఎవ్వరికి సోకకుండునట్లు పూర్తిగా నశించబడునట్లు ప్రార్థించుదాం.

**5.** 'స్క్రాఫ్ టైపస్' అనే బాక్టీరియ ద్వారా ప్రభావితమవ్వకుండా ఉండునట్లును, ఇది పూర్తిగా వేళ్ళతో సహా నశించబడునట్లును ప్రార్థించుదాం.

**6.** తమిళనాడులో ఉద్యోగవకాశము కోరి 1.30 కోట్లమంది చదివిన యవ్వనస్థులు వేచియున్నారు. వారియొక్క చదువుకు తగిన ఉద్యోగమును అందించుటకు ప్రభుత్వము వెంటనే చర్యను తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**7.** చదువుకున్న యవ్వనస్థులకు మంచి ఉద్యోగవకాశములను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములు రూపొందించుటకు ప్రార్థించుదాం.

**8.** ఇశ్రాయేలు హమాస్ మధ్యలోని యుద్ధములో ప్రాణాలు కోల్పోవు వీరులు ఒకవైపు ఉండగా, మరోవైపు మానసిక ఒత్తిడివలన ప్రభావితమయి ప్రాణాలను తీసుకొను ఇశ్రాయేలు సైన్య వీరుల సంఖ్య ఎక్కువయి యున్నట్లు నిష్పత్తి వివరములు తెలియజేయుచున్నది. యుద్ధము ముగింపునకు వచ్చుటకు మరియు యుద్ధ వీరులు మానసిక ఒత్తిడులు మారుటకు ప్రార్థించుదాం.

**9.** ఇశ్రాయేలు పాలస్తీనా దేశములలో సమాధానము కొరకు ప్రార్థించుదాం.

**10.** ఇశ్రాయేలు పాలస్తీనా దేశములలో అనవసరముగా మరణములు కలుగకుండునట్లు రెండు దేశముల నాయకులు సమాధానమును ఏర్పరచునట్లు చర్యలను తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**11.** ఇశ్రాయేలు పాలస్తీనా దేశముల మధ్య యుద్ధమునకు సహాయమునందించు దేశములు సంధికి సంబంధించిన కార్యములను నిర్వహించుటకు ప్రార్థించుదాం.

**12.** ఇశ్రాయేలు పాలస్తీనా దేశములో మరణ బంధకములలో చిక్కుకొనియున్న అందరు విడిపించబడుటకు ప్రార్థించుదాం.

**13.** ఇశ్రాయేలు పాలస్తీనా దేశములో మరణించిన కుటుంబములలో ఆదరణకొరకును తీవ్రమైన చికిత్స విభాగములో ఉండేవారు త్వరగా స్వస్థతను పొందుకొనునట్లు ప్రార్థించుదాం.

**14.** క్యాన్సర్ రోగము పూర్తిగా స్వస్థపరచు మందులు వైద్యుల త్వరగా కనిపెట్టుటకు, దేవుని యొక్క జ్ఞానము బయలుపరచబడుటకు ప్రార్థించుదాం.

**15.** క్యాన్సర్ రోగము చేత ప్రభావితమవుచున్న వారికి క్యాన్సర్ రోగ కణాలు శరీరములో ఇతర భాగములకు వ్యాప్తిచెందకుండా ప్రభువు నియంత్రణలోనికి తీసుకొనివచ్చునట్లు, స్వస్థపరచబడునట్లును ప్రార్థించుదాం.



**16.** క్యాన్సర్ రోగము ప్రారంభదశలోనే కనిపెట్టుట ద్వారా ఎదగనివ్వకుండా చికిత్సనందించి సులభంగా స్వస్థపరచుటకు సాధ్యపడుతుంది అనే అవగాహన ప్రజలకు కలుగునట్లు ప్రార్థించుదాం.

**17.** ఎక్కువగా క్యాన్సర్ రోగము చేత ప్రభావితమయ్యే ఊపిరితిత్తులు, ఉదరము, ప్రేగులు, ఆహారనాళము, చాతి, గర్భసంచి వంటివి యేసయ్య యొక్క రక్తముచేత కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

**18.** క్యాన్సర్ రోగము చేత ప్రభావితమయిన వారిని వెలివేయకుండా వారిమీద ప్రేమచూపించి, ధైర్యపరచేవారిగా మన యొక్క సమాజము మారవలెను.

**19.** యవ్వనస్థులలో ఉండే గందరగోళములు, ఓటములు, మానసిక ఒత్తిడులు, కష్టములు, విజయ ఓటములను ఎదుర్కొనుటకు సాధ్యపడకుండ వారు తీసుకొనియున్న తప్పుడైన నిర్ణయములు, ఆత్మహత్య ప్రయత్నములు మారుటకు, వారి యొక్క తలంపులను ఆలోచనలను ప్రభువు పరిపాలించునట్లు, సమాధానము కలుగునట్లు ప్రార్థించుదాం.

**20.** మానసిక ఒత్తిడి ద్వారా మనస్సు ప్రభావితమయ్యి, మానసిక సొమ్మసిల్లుటతో ఉండే యవ్వనస్థులకు సరైన చికిత్స అందించుటకును వారికి సరైన జీవన విధానమును నేర్చుకొనుటకును మంచి సలహా కేంద్రములు లేచుటకు ప్రార్థించుదాం.

**21.** లైంగిక దుష్ప్రయోగముచేత ప్రభావితమైన, యవ్వన మగ/ఆడ పిల్లలు, భయం, గందరగోళం, మానసిక ఒత్తిడి వీటన్నిటినుంచి విడుదలను పొందుకొనుటకును, రక్షించబడుటకును ప్రార్థించుదాం.

**22.** మధ్యపానము, మత్తు పానీయం, సిగరెట్, అశ్లీల దృశ్యములు చూచుట, మీడియాకు బానిసగా మారియున్న యవ్వనస్థులను ప్రభువు విడిపించుటకు ప్రార్థించుదాం.

**23.** యవ్వనస్థులకు, ప్రభువు మంచి జ్ఞానమును, బుద్ధిని ఇచ్చి, మంచి స్వస్థతతోపాటు వారు ప్రభువును వెదకునట్లును ఉజ్జీవములో దేవుడు వినియోగించునట్లును ప్రార్థించుదాం.

**24.** ఇండియాలో 38% యవ్వనస్థులు (15-29 వయస్సుగల) రోడ్లు, ఇతర విపత్తులలో మరణించుచున్నట్లు నిష్పత్తి వివరములు తెలియజేయుచున్నది. యవ్వనస్థులు కాపాడబడునట్లును, బాధ్యతతో నడుచుకొనునట్లును ప్రార్థించుదాం.

**25.** మణిపూరులో గడచిన సంవత్సరం మే నెలనుంచి మైదీ మరియు కుక్కీ సామాజిక వర్గాల మధ్యలో జరుగుచున్న ఆందోళనను నియంత్రించుటకు ప్రభుత్వము చర్యలు తీసుకొనునట్లు, సాధారణ పరిస్థితి మరల వచ్చునట్లు ప్రార్థించుదాం.

**26.** దాచియుంచిన తుపాకి తూటాలు, విసిరే బాంబులతోపాటు భయంకర ఆయుధములను భద్రతా సిబ్బంధులు అదుపులోనికి తెచ్చునట్లును వాటిని నిషేధించండిప్రార్థించుదాం.

**27.** జాతి ఘర్షణలలో 250కన్నా ఎక్కువ ప్రాణ నష్టములు. అక్కడ ఇకను ఆందోళనలు జరుగకుండా ప్రభుత్వము ఆదీనములోనికి తీసుకొనివచ్చుటకు ప్రార్థించండి.

**28.** ఘర్షణలను ప్రేరేపించి ప్రజలను మోసపుచ్చు ఆత్మలు బంధించబడునట్లు ప్రార్థించుదాం.

**29.** సామాజిక మాధ్యమాలలో పలుకుబడికలిగినవారికే యవ్వనస్థులు చేయు సాహసముల ద్వారా ఏర్పడే విపత్తుల ద్వారా మరణములు సంభవించుట ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

**30.** రీల్స్ మోహమునకు బానిసయైయున్న యవ్వనస్థులు దానినుంచి బయటపడునట్లు ప్రార్థించుదాం.



# వార్తలు !

## వార్తల ద్వారా 34 శాతం మంది దుండగుల వద్ద ధనమును కోల్పోవుచున్నారు



ధనమును చెల్లించే యాప్‌ల ద్వారా, మూడింటిలో ఒక భాగము మోసపుచ్చే వ్యక్తుల ద్వారా ధనమును కోల్పోవుచున్నట్లుగా, పరిశోధనలో తెలియపరచబడియున్నది.

ఎప్‌జిసిఓ అనే ప్రైవేటు పరిశోధన సంస్థ ఆన్‌లైన్ మోసములను గురించి గడచిన సంవత్సరం ఒక పరిశోధన నిర్వహించినది. ఇండియాలో సుమారు వెయ్యి యవ్వనస్థుల మధ్య, 14 దేశములకు చెందిన 11,000 మంది వద్ద ఈ పరిశోధన నిర్వహించబడినది. దీనిని గురించి ఎప్‌జిసిఓ నిర్వహణ అధికారి చెప్పినదేమనగా: ధనము చెల్లించే యాప్‌ల ద్వారా జరిగే మోసములు ఇండియాలో ఎక్కువగుచున్నది.

వస్తువులు మరియు సేవలు లేదా పెట్టుబడులకు ధనము చెల్లించి 34 శాతం మోసపుచ్చబడియున్నారు. మోసపుచ్చే వ్యక్తులు పంపు సమాచారముల ద్వారా 60 శాతం మంది మోసములో చిక్కుకొనియున్నారు. రూ.8 లక్షలకన్నా ఎక్కువమంది మోసములయొక్క శాతం గడచిన 2023-వ సంవత్సరములో 2 శాతముగా ఉండినది. ఇది 2024-వ సంవత్సరములో 4 శాతముగా ఎక్కువయియున్నది.

రూ.50,000-కన్నాక్రింద గల మోసములు చిక్కినది 56 శాతములు ఇండియా నౌగర్స్ తెలియజేసియున్నారు. మోసములనుంచి వినియోగదారులను కాపాడుటకు బ్యాంకులలో ఇంకా మోసము నియంత్రణ చర్యలు 45 శాతం మంది వినియోగదారులు గుర్తించబడియున్నారు. మోసములకు మధ్యలోను డిజిటల్ పద్ధతిలో ధనము చెల్లించుట ఇండియా వర్తకములో ఇంకా ఎక్కువగుచున్నది.

- హిందు తమిళ్ దిశ, జనవరి, 29.



# నేను ఒక ప్రార్థన వీరుడిని!!

**నా ప్రియమైన యవ్వనస్థులారా! ప్రభువైన యేసు క్రీస్తు పేరున మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఇంకొక క్రొత్త నెలను అందించిన రాజైన ప్రభువైన మనస్ఫూర్తిగా స్తుతించుచున్నాను. "నేను ఒక ప్రార్థన వీరుడిని" అనే శీర్షికలో లేఖనము నేర్పించు పలురకాలైన ప్రార్థనలను ఈ భాగములో నేర్చుకొనుచున్నాము. నెహెమ్యా తన దేశపు ప్రజలు వేదనలో ఉండుటను, యెరూషలేము ప్రాకారము కూల్చబడియుండుటయు తెలుసుకొని. దేవుని వద్ద ప్రార్థించిన బ్రతిమలాడిన ప్రార్థనను గురించి గడచిన నెల చూశాము.**

## విన్నవించు ప్రార్థన

ప్రభువైన యేసు క్రీస్తు కొన్ని సందర్భములలో మన యొక్క ప్రార్థనలకు సమాధానమిచ్చుటకు సమయము ఆలస్యము చేసినను. ఆ ఆలస్యకాలమును అంగీకరించుట ఒక వేళ మనకు కొంచెం కఠిణముగా తోచును. దానివలెనే యాజకుడైన జెకర్యాకు ఒక పరిస్థితి ఏర్పడియున్నది. ఆయనకు దీర్ఘకాలముగా పిల్లలు లేకుండెను.

గబ్రియేలు దూత జెకర్యాకు దర్శనమయి, **"అప్పుడా దూత అతనితో జెకర్యా భయపడకుము; నీ ప్రార్థన వినబడినది, నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమారుని కనును, అతనికి యోహాను అని పేరు పెట్టుదువు"** అనెను (లూకా 1:13). జెకర్యా దీర్ఘకాలముగా సంతానము కొరకు ప్రభువు వద్ద విన్నవించు కొంటూ వచ్చారు. సంతానము లేకుండుట అతనికి మిక్కిలి చింతగా ఉండినది. పలు సంవత్సరములు గడచిపోయినది. ఎందుకు ఇన్ని సంవత్సరములు ఇతనికి ఆటంకము అని ఆలోచించారు. జెకర్యాకు ముందు దేవుని దూత ప్రత్యక్షమయి నీవు భయపడకుము నీవు ఇన్ని రోజులవరకు చేసిన విన్నపము వినబడినది.

కాబట్టి జన్మించబోవు ఆ కుమారునికి యోహాను అని పేరు పెట్టెదవు గాక అని చెప్పారు. బాప్తిస్మమిచ్చు యోహాను ప్రభువుకు మార్గమును సిద్ధపరచుటకు బాప్తిస్మము పొందుకొనవలెను అనేది దేవుని చిత్తముగా ఉండినది. దేవుని యొక్క పుట్టుక నిమిత్తము అనేకులు సంతోషపడ్డారు. ఇతనే సువార్తను మొదటగా అరణ్యములో బోధించెను. ఇటువంటి మీరు కూడ మిక్కిలి దీర్ఘకాలముగా ప్రార్థించియుండవచ్చును.

ప్రభువు నేడు మిమ్మల్ని చూసి **"భయపడకుము నీ యొక్క విన్నపము వినబడినది"** దానిని తగిన కాలమందు చేసెదను అని ప్రభువు చెప్పుచున్నారు. మీరు ప్రార్థించు ఆ అవసరతలు ఆలస్యమైనట్లయితే అది మీ కొరకు లభించునప్పుడు మిక్కిలి మహిమ కరమైనదిగా ఉండును. కాబట్టి భయం కలిగియుండకుడి హృదయమును లోకమును యేసు మన పక్షమున ఉన్నారు.

మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి (ఎఫెసీయులకు 3:20).

**ప్రియమైన దేవుని పిల్లలారా!**

**మీరు కూడ అనేక రోజులుగా ఉద్యోగముకొరకో, వివాహము కొరకో లేదా ఇంకొక విషయము కొరకు విన్నపము చేయుచుండవచ్చును. జెకర్యా యొక్క విన్నపము తగిన కాలమందు నెరవేర్చిన దేవుడు, తగిన కాలమందు మీ యొక్క విన్నపములను నెరవేర్చుటకు ఆయన శక్తికలిగినవానిగా ఉన్నారు. మీరు ఇతరులకొరకు విన్నపము చేయునప్పుడు మీ విన్నపములను దేవుడు నెరవేర్చును. ఎదురుచూడండి! ప్రభువు ఖచ్చితంగా సఫలము చెయ్యును! ■**